# సబ్బండ వర్గాల మ్యానిఫెస్టో..

- బీఆర్ఎస్ నాయకులు
- మ్యానిఫెస్టోపై సంబురాలు
- శ్రేణుల్లో ఆనందోత్సాహం
- పటాకులు కాల్చి.. స్వీట్లు పంపిణీ చేసి..

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 15 : బీఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో సబ్బండ వర్గాల ప్రజలకు ఉపయోగపడేలా ఉందని బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు అల్లోల గౌతం రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు మారుగొండ రాము, ఎఫ్ఎస్సీఎస్ చైర్మన్ ధర్మాజీ రాజేందర్ పేర్కొన్నారు. నిర్మల్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ ప్రచార రథానికి పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రజలందరికీ ఉపయుక్తంగా ఉండడంతో పార్టీ శ్రేణులు బారీ ఎత్తున పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. క్యాంపు కార్యాలయం నుంచి బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంద్రకరణ్ రెడ్డి, కేసీఆర్‌ను బారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు ముడుసు సత్యనారాయణ, ప్రముఖ వ్యాపార వేత్త అల్లోల మురళీధర్ రెడ్డి, అల్లోల సురేందర్ రెడ్డి, అల్లోల తిరుపతి రెడ్డి, ఎంపీపీ రామేశ్వర్ రెడ్డి, అప్పాల గణేశ్ చక్రవర్తి, కౌన్సిలర్లు ఎస్పీ రాజు, నరేందర్, కత్తి నరేందర్, శ్రీకాంత్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ శ్రీకాంత్ యాదవ్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.


నర్సాపూర్(జీ) : పటాకులు కాల్చి సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు

**సారంగాపూర్‌లో..**

సారంగాపూర్, సెప్టెంబర్ 15 : సీఎం కేసీఆర్ హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఎన్నిల మేనిఫెస్టో విడుదల చేయడంతో సారంగాపూర్‌లో టీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కొత్తపెల్లి మాధవరావు ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. బీఆర్ఎస్ కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి బస్టాండ్‌లో ఉన్న స్వర్ణ–నిర్మల్ రహదారిపై సంబురాలు నిర్వహించారు పటాకులు కాల్చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వృద్ధులు, వితుంతువులు, ఒంటరి మహిళ లకు రూ. 2016 ఉన్న పింఛన్ రూ. 5016కు, దివ్యాంగులకు రూ. 6016కు పెంచుతామని మెనిఫెస్టోలో చేర్చడం అభినందనీయమని పేర్కొన్నారు. తెల్ల కార్డు కలిగిన ప్రతి పేద ఇంటికి రైతు బీమా తరహాలోనే ఎల్ఐసీ ద్వారా రూ. 5 లక్షల బీమా సౌకర్యం కల్పిస్తామని చెప్పారని తెలిపారు. ఇందులో రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ నల్లా వెంకట్‌రాంరెడ్డి, ఎంపీపీ అట్ల మహిపాల్‌రెడ్డి, ఆలూర్ సొసైటీ చైర్మన్ మాణిక్ రెడ్డి, రైతుబంధు సమితి మండల కో–ఆర్డినేటర్ ఇప్పమధూకర్‌రెడ్డి, అడెల్లి ఆలయ కమిటీ చైర్మన్ అయిటి చందు, నాయకులు రాజ్‌మహ్మద్, శ్రీనివాస్‌రెడ్డి, మాణిక్ రెడ్డి, నర్సారెడ్డి, ముత్యం, లక్ష్మీనారాయణగౌడ్, మల్లయ్య, పోశెట్టి, సాయన్న పాల్గొన్నారు.

**దిలావర్‌పూర్‌లో..**

దిలావర్‌పూర్, అక్టోబర్ 15 : మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. పార్టీ కార్యాలయం ఎదుట కార్యకర్తలు పటాకులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. అన్ని వర్గాల ప్రజలకు అకర్షించేలా కేసీఆర్ మ్యానిఫెస్టో ఉందని నాయకులు పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు పాల్దె అనిల్, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు కొడే రాజేశ్వర్, నాయకులు అన్వర్‌ఖాన్, కొడే నవీన్, సప్పల రవి, దనే రవి, సప్పల నర్సయ్య, గుణవంతురావు, అరుణ్, ఆశోక్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

**లక్ష్మణచాందలో..**

లక్ష్మణచాంద, అక్టోబర్ 15 : మండల కేంద్రంలోని చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పటాకులు కాల్చి, మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల కన్వీనర్ కొరిపెల్లి కృష్ణారెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను తయారు చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అడ్వాల పద్మ, జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, బీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి అడ్వాల రమేశ్,నాయకులు బిట్లింగ్ నారాయణ, భూమన్న పాల్గొన్నారు.

**నర్సాపూర్(జీ)లో..**

నర్సాపూర్(జీ), అక్టోబర్ 15 : మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. మ్యానిఫెస్టో పేదలను ఆదుకునేలా ఉందని బీఆర్ఎస్ మండల కన్వీనర్ పాపెన్ రాజేశ్వర్ పేర్కొన్నారు. సర్పంచ్ రాంరెడ్డి, ఎంపీటీసీ మల్లేశ్, ఆర్‌బీఎస్ జిల్లా సభ్యులు కొంద్ర రమేశ్, బర్కొంట గంగారాం, బర్కుంట రమేశ్, ఆయిటి మహేశ్, జీవన్ రావ్, శంకర్, అమరేందర్, జుబేర్ పాల్గొన్నారు.


బతుకమ్మ ఆడుతున్న ఉపాధ్యాయులు

## గురుకులంలో బతుకమ్మ సంబురాలు

సోన్, అక్టోబర్ 15 : లెఫ్ట్ పోచంపాడ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఆదివారం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. తీరొక్క పువ్వులను పేర్చి ఆటపాటలతో బతుకమ్మను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆడి నిమజ్జనం చేశారు. జోనల్ మీట్‌లో భాగంగా బతుకమ్మ సంబురాలను నిర్వహించామని ప్రిన్సిపాల్ సరస్వతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రేమలత, పీడీ, పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొలువు దీరిన దుర్గామాత

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 15 : దుర్గా నవరాత్రోత్సవాలు జిల్లా కేంద్రంలో ప్రారంభమయ్యా యి. అమ్మ వారి విగ్రహాలను మండపాల్లో ఆది వారం ప్రతిష్ఠించారు. నిర్మల్‌లోని బాగుల వాడ, శాంతి నగర్, ఆదర్శనగర్, భాగ్యనగర్, బంగల్ పేట్, హౌసింగ్ బోర్డ్ కాలనీల్లో భక్తులు అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**సోన్‌లో..**

సోన్, అక్టోబర్ 15 : నిర్మల్, సోన్ మండల్లా శరన్నవరాత్రి భాగంగా దుర్గామాత విగ్రహాలను ప్రతిష్ఠించారు. నిర్మల్ మండలం వెంగ్వాపేట్, లంగ్డాపూర్, చిట్యాల్, మేడిపెల్లి, నీలాయిపేట్, డ్యాంగాపూర్, రత్నాపూర్‌కాండ్లీతో పాటు సోన్ మండలంలోని వెల్మల్ బొప్పారం, కూచన్‌పెల్లి, సాకెర, సిద్దులకుంట, పాక్‌పట్ల, తదితర గ్రామాల్లో అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించారు.

## డిపోను సందర్శించిన డిప్యూటీ ఆర్ఎం

భైంసా, అక్టోబర్ 15 : భైంసా పట్టణంలోని ఆర్టీసీ డిపోను ఆదివారం డిప్యూటీ రీజియన్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే దసరా, దీపావళి, క్రిస్మస్, సంక్రాంతి పండుగలను పురస్కరించుకొని అదనపు కిలో మీటర్లను నడుపుతూ ప్రయాణికులను క్షేమంగా, భద్రంగా గమ్య స్థానాలకు చేరవేసి అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవాలని సూచించారు. సిబ్బంది అంకితభావంతో పనిచేయాలన్నారు. అనంతరం గ్రాండ్ ఫెస్టివల్ జెండాను ఆవిష్కరించారు. డీఎం అమృత తదితరులు ఉన్నారు.


డిప్యూటీ ఆర్ఎంకు పుష్పగుచ్ఛం అందిస్తున్న డీఎం

# గ్రామాలకు మహర్దశ

- పంచాయతీకి రూ. 10 లక్షలు..
- ఎస్‌జీఎఫ్ నిధులతో అభివృద్ధి పనులు
- ఆనందంలో ప్రజాప్రతినిధులు


దిలావర్‌పూర్‌లో నిర్మిస్తున్న సీసీ రోడ్డు


కాల్వ తండాలో నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ

దిలావర్‌పూర్, అక్టోబర్ 15 : సీఎం కేసీఆర్ పల్లె ప్రగతి కార్యక్రమాన్ని తీసుకొచ్చిగ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత గ్రామాలకు ప్రత్యేక నిధులను మంజూరు చేసి మౌలిక వసతులు కల్పిస్తున్నారు. ఇందులో భాగంగానే గత రెండు నెలల క్రితం సీఎం ప్రతి పంచాయతీకి రూ. 10 లక్షలు మంజూరు చేస్తానని చెప్పారు. ఆ మేరకు ప్రతి పంచాయతీకి స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్‌ను విడుదల చేశారు. దీంతో గ్రామాల్లో సర్పంచ్‌లు వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు. దిలావర్‌పూర్ మండలంలోని 12 గ్రామ పంచాయతీలకు రూ. 10 లక్షల చొప్పున, మండల పరిషత్ కార్యాలయానికి రూ. 20 లక్షలను ప్రభుత్వం మంజూరు చేసింది.

**గ్రామాల్లో అభివృద్ధి పనులు..**

గ్రామ పంచాయతీలకు ఇచ్చిన ప్రత్యేక నిధులతో ఆయా గ్రామాల సర్పంచ్‌లు అవసరమైన పనులు చేపట్టారు. ఇప్పటికే గ్రామాల్లో మొదటి ప్రాధాన్యత క్రమంలో భాగంగా డ్రైనేజీలు, సీసీ రోడ్లు, కల్వర్టులు నిర్మిస్తున్నారు. అదే విధంగా మరికొన్ని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వసతులు కల్పిస్తున్నారు. సముందర్‌పల్లి, న్యాలోలం, కాల్వతండా వంటి పంచాయతీల్లో అంగన్‌వాడీ భవనాలను ఆధునిక హంగులతో తీర్చిదిద్దుతున్నారు.

## బెల్ట్ షాప్‌పై పోలీసుల దాడి

దస్తురాబాద్, అక్టోబర్ 15 : మండలంలోని మున్యాల గ్రామంలో అక్రమంగా నడుపుతున్న బెల్ట్ షాపుపై ఆదివారం పోలీసులు దాడి చేశారు. నిల్వ ఉంచిన 15.55 లీటర్ల మద్యాన్ని సీజ్ చేసి కేసును నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మద్యం విలువ రూ 8,490లు ఉంటుందని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో బెల్ట్ షాపుపై దాడి చేశామని చెప్పారు. అక్రమంగా మద్యం తరలించి, అమ్మినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్, పోలీస్ సిబ్బంది శ్రావణ్ కుమార్, రవి, తదితరులు ఉన్నారు.



మద్యం బాటిళ్లను సీజ్ చేసిన ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి